శ్రీ వినాయక చవితి వ్రత కల్పము

సస్వరమన్త్రసహితము



స్మార్తవిద్యా భారతి

బ్రహ్మశ్రీ ముట్నూరి దుర్గానాగేశ్వర శాస్త్రి

ముద్రాపయితలు

చిట్టా వేంకటేశ్వర్లు & పోపూరి శ్రీనివాస్

(జామాతృ ద్వయము)

శ్రీ వినాయక చవితి వ్రత కల్పము

సస్వరమన్త్రసహితము



సఙ్కలనము

స్మార్తవిద్యాభారతి
బ్రహ్మశ్రీ ముట్నూరి దుర్గానాగేశ్వర శాస్త్రి

శ్రీ వినాయకచవితి వ్రతకల్పము

సస్వరమన్త్రసహితము

కూర్పు :
కీ.శే. 'స్మార్తవిద్యాభారతి' బ్రహ్మశ్రీ ముట్నూరి దుర్గానాగేశ్వర శాస్త్రి

ప్రథమముద్రణ : 2026
కాపీలు: 100

ప్రతులకు: ముట్నూరి శ్రీనివాస్
23/151, బ్రాహ్మణ అగ్రహారం
రామానాయుడు పేట,
మచిలీపట్నము – 521 001
Mob: 9440741987

లేఅవుట్: విట్టుబాబు @ 8555082034
ముద్రణ: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్

వ్రతోపక్రమణము

శ్రీ వరసిద్ధి వినాయక వ్రతమును భాద్రపద శుద్ధ చవితి నాడు చేసికొనుట సుప్రసిద్ధము. అదియును గాక ప్రతి శుభకార్యమునకు నాందిగా విఘ్నేశ్వరుని అనుగ్రహముతో కార్య నిర్విఘ్నపరిసమాప్తి కొరకు, తలచిన కార్యము సంపూర్ణముగా సిద్ధించుట కొరకు, ఆయనను పూజించుట అనాది సంప్రదాయము. యజమాని భార్యాసమేతముగా మంగళ స్నానమును చేసి, సన్ధ్యావన్దన నిత్య దైవారాధనాది కార్యములను యథా విధిగా నిర్వర్తించుకొనిన పిమ్మట, వినాయక వ్రతమును చేయవలయును. వ్రతమును చేయు స్థలమును శుద్ధిచేయవలయును. ఉత్తరపు దిక్కున ఆవుపేడతో అలికి, రంగురంగుల ముగ్గులు పెట్టవలయును. అరటిచెట్లు, మామిడి ఆకులతో అలంకరించవలయును. అక్కడ పూజాపీఠమును పెట్టి, పీఠముమధ్యలో అష్టదళ పద్మమును తెల్లని బియ్యపుపిండితో వేయ వలయును. పీఠము పైన పాలపెల్లిని అలంకరించుట వాడుక. పీఠము మీద అంచుగల రెండు పసుపు పూసిన తెల్లని క్రొత్తవస్త్రములను పరుపవలయును. వస్త్రముపైన యథాశక్తిగా తెల్లని శుభ్రపరుపబడిన బియ్యమును పోసి చక్కగా పరుప వలయును. ఆ బియ్యము మీద కలశమును ఉంచుచోట ఓమ్ కారమును ఉచ్చరిస్తూ, "ఓమ్" అని ఉంగరపువ్రేలితో వ్రాయ వలయును. పీఠమునకు నాలుగుదిక్కుల యందున దీపారాధనమును చేయవలయును. పిమ్మట కలశ స్థాపనమును (బంగారు, వెండి లేదా రాగి కలశపాత్ర) చేసి, వినాయకుని ప్రతిష్ఠించి విధివిధానముగా భక్తితో శక్తికొలది షోడశోపచార పూజాదులతో, అష్టోత్తరశత, సహస్రనామాద్యర్చనములను చేయవలయును. అనంతరము, వ్రతకల్ప కథా శ్రవణమును చేయవలయును. ప్రమాదవశాత్ చవితి చంద్రదర్శన దోష నివారణార్థము శమంతకోపాఖ్యానమును చదువుట కాని, శ్రవణము కాని చేయవలయునని ఆర్య వచనము పునః యథోక్తపూజా కార్యక్రమములను నిర్వహించి స్వామివారి ఉద్వాసనమును చేయ వలయును. ఒక బ్రహ్మచారికి (వటువుకు) మౌంజి, కృష్ణాజినము, కమండలము, యజ్ఞోపవీతము, నూతన వస్త్రములను దానము చేయుట ప్రశస్తము. పూజావిధిని నిర్వర్తింపచేసిన బ్రాహ్మణుని యథోచిత దక్షిణతో కూడిన నూతన వస్త్రాదులతో సంతృప్తిపరచి, మంటపమును దానముగా సమర్పించవలయును. బంధుమిత్రులందరకూ ప్రసాద వినియోగమును చేసి అందరకూ భోజన సంతర్పణమును చేయవలయును. వేదోక్త లేదా ** పురాణోక్త విధి విధానముగా శాస్త్రప్రకారము భక్తిశ్రద్ధలతో వ్రతమును చేయవలయును.

(** మంత్రభాగమును వదలి మిగతా శ్లోకభాగముతో చేసికొనుట)

వ్రతమునకు కావలసిన ద్రవ్యములు.

1. పసుపు, కుంకుమ
2. శుభ్రపరుపబడిన తెల్లనిబియ్యము 1 కిలో
3. తములపాకులు 25, వక్కలు 10
4. అరటిపండ్లు 12
5. అగరువత్తులు లేదా సాంబ్రాణి, కర్పూరము
6. ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునేయి, తేనె, పంచదార, (పంచామృతములకు)
7. అంచుగల రెండు తెల్లని అంగవస్త్రములు,
8. వినాయక (మట్టి) ప్రతిమ
9. కొబ్బరికాయలు–4
10. అగ్గిపెట్టె
11. పసుపు విఘ్నేశ్వరుడు
12. ప్రత్తివత్తులు
13. ఆవునేయి లేదా నువ్వులనూనె (దీపారాధనమునకు)
14. పూజాపాత్రములు మరియు దీపారాధన కుందులు, హారతిపాత్ర మొదలగు వస్తువులు
15. అరగదీసిన గంధపుముద్ద లేదా గంధపుపొడిముద్ద
16. కలశమునకు చెంబులు (బంగారము, వెండి, రాగి, కంచు లేదా ఇత్తడి)
17. ప్రసాదము:– చలిమిడి (నువ్వులు లేకుండా బియ్యపుపిండి, బెల్లము, ఆవునేతితో చేసినది లేదా వండబడినది),వడపప్పు (నీళ్ళలో నాన్చిన పెసరపప్పు లేదా శనగపప్పు). బెల్లపుపానకము (ఏలకుల పొడి, మిరియాలపొడి, చిటికెడు పచ్చకర్పూరపు పొడి పానకములో కలుపవచ్చును), కుడుములు, ఉండ్రాళ్ళు.
18. చిల్లరనాణెములు (10 లేదా 5 రూపాయల నాణెములు)
19. సువాసనగల పూలు, వివిధరంగుల పూలు, సువాసన గల పూలమాల, ఏకవింశతి పత్రి (21రకాల పత్రి–పూజా విధిలో పత్రి పూజ చూడుడు)
20. శ్వేత గంధాక్షతలు (తడి లేకుండా) (పసుపు లేకుండా గంధం మాత్రమే కలిపినవి)
21. లేత మామిడి ఆకుల మండలు, లేత గరికపోచలు
22. పంచపల్లవములు (మేడి, మామిడి, జువ్వి, రావి మరియు మర్రి వృక్షముల లేతఆకులు)
23. మధుపర్కము (ఆవుపెరుగు + ఆవు నేయి + తేనె (లేదా బెల్లము)
24. బ్రాహ్మణ దక్షిణ (యథాశక్తి), దోవతుల చాపులు.

శ్రీ గణేశాయ నమః

శ్రీరస్తు　　　శుభమస్తు　　　అవిఘ్నమస్తు

శ్రీ గురుభ్యోనమః

శ్రీ వరసిద్ధి వినాయక చవితి వ్రతమును చేయువారు గృహమున ఈశాన్య భాగమున గాని, తూర్పుభాగమున గాని గోమయము (ఆవుపేడ) తో అలికి పంచవిధ చూర్ణములతో రంగవల్లులతో అలంకరించి, ఒక మంటపమును ఏర్పాటు చేసి, దానిని పసుపు కుంకుమలతో, అరటి చెట్టు స్తంభములతో, మామిడి ఆకులతోనూ అలంకరించేవలెను. పాలవెల్లిని మండపము పైన ఏర్పాటు చేయవలెను అభ్యంగన స్నానమును చేసి పరిశుభ్ర దేహముతో సంప్రదాయ పద్ధతిలో దోవతి మరియు ఉత్తరీయములను ధరించేవలయును. నుదుటిమీద విభూతిని గాని కుంకుమబొట్టును గాని ధరించేవలయును. పూజాద్రవ్యములతో మంటపము వద్దకు చేరవలయును.

వ్రతపీఠమునకు ఎదురుగా (తూర్పు ముఖముగా) ఆసనము మీద దంపతులు కూరుచుండవలెను. ధర్మపత్ని భర్తకు ఎడమప్రక్కన కూర్చుండ వలయును. చేతులను శుభ్రముగా కడుగుకొని పొడిగుడ్డతో తుడుచుకొన వలయును.

వ్రత ప్రారంభము

(పౌరాణికవిధి ననుసరించు సందర్భమున, మన్త్రభాగలుప్తముగ, ప్రణవ రహిత ముగ, కేవల శ్లోక, క్రియావాచ్య సహితముగా ఆచరింప శాస్త్రనిర్దేశితము. ''ఓం'' బదులుగా "ఔం", "స్వాహా" బదులు "నమః" గ్రాహ్యము. "వేదమన్త్ర స్వధా స్వాహా వషట్కారాదిభిర్వినా తత్ర నమశ్శబ్దం వాచయేత్" అని విధి వచనము.)

మం ॥ ఓం ధ్రువస్తే రాజా వరుణో ధ్రువస్తేదేవో బృహస్పతిః ।

ధ్రువస్త ఇన్ద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతాం ధ్రువమ్ ॥

(కర్త, ధర్మపత్ని ఇరువురూ దోసిలిలో రెండు అరటిపండ్లు, ఐదు తములపాకులు, సువర్ణము లేదా ఒక నాణెము గల తాంబూలమును పట్టుకుని అసనము మీద కూర్చుండ వలయును. తరువాత ఆ తాంబూలములను ఒక పళ్ళెములో ఉంచే వలయును. బ్రహ్మగారు, ఇతర కుటుంబ పరివారపు పెద్దలు ఆశీరక్షతలను వేయ వలయును)

దేవస్య పురతః దీపారాధనఙ్కుర్యాత్ ।
(పీఠమునకు నాలుగు మూలల యందున లేదా ముందువైపు ఇరుమూలల యందు లేదా నైరుతి మూలయందున దీపారాధనమును చేయవలయును)

శ్లో॥ భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।
త్రాహిమాం నరకాద్ఘోరా ద్దివ్యజ్యోతి ర్నమోస్తుతే ॥

మం ॥ ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నం నిరృతిం మమ ।
పశూగ్‌శ్చ మహ్యమావహ జీవనఞ్చ దిశోదశ ॥

(వత్తులను వెలిగించిన పిమ్మట, చేతిని కడుగుకొని, దీపపాత్రకు మూడు వైపుల కుంకుమను పెట్టవలయును. దీపపాత్రలో కొంచెము నేయి లేదా తైలమును వేయ వలయును)
వరసిద్ధి వినాయక దేవతా స్వరూప అఖణ్డజ్యోతి పరబ్రహ్మణే నమః ।
గన్ధపుష్పాది సర్వోపచార పూజాం సమర్పయామి ।

శ్లో॥ దీపదేవీ మహాదేవీ శుభం భవతు మే సదా ।
యావత్పూజా స్సమాప్తిస్యాత్ భవత్ప్రజ్వల సుస్థిరా ॥

(పుష్పము, అక్షతలను దీపమునకు సమర్పించి నమస్కరించవలయును)

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రాక్షసామ్ ।
కురు ఘణ్టారవం తత్ర దేవతాఽహ్వాన లాఞ్ఛనమ్ ॥

(గట్టిగా శబ్దము చేయునటుల గంటను మ్రోగించవలయును)

శ్లో॥ శబ్దబ్రహ్మాత్మకం దైవం శబ్దబ్రహ్మాత్మకం జగత్ ।
తస్మాఛ్ఛబ్ద సముత్పత్త్యైః ఘణ్టారావం కరోమ్యహమ్ ॥

(ఎడమచేతితో ఉద్ధరణితో చెంబులోనుంచి నీటిని తీసికొని కుడిచేతి బొటనవ్రేలిని ఉద్ధరణిలోని నీటిలో ముంచి క్రింది శ్లోకమును చేదువుతూ శిరమువైన మూడు మార్లు చేల్లుకొనవలయును)

శ్లో॥ అపవిత్రః పవిత్రోవా సర్వాఽవస్థాఙ్గతోపివా ।
యస్మరేత్ పుణ్డరీకాక్షం సబాహ్యాఽభ్యన్తర శ్శుచిః ॥

(ధర్మపత్ని శిరమువైన కూడా అటులే చేల్లవలయును)

ఆచమ్య । *(దంపతులిర్వురూ కేశవాది నామములను స్మరించేతూ ముమ్మారు ఆచమనము చేయవలయును)*

భర్త:

1. ఓం కేశవాయ స్వాహా (నమః) ।
2. ఓం నారాయణాయ స్వాహా(నమః) ।
3. ఓం మాధవాయ స్వాహా (నమః) ।

పత్ని :

1. కేశవాయ నమః ।
2. నారాయణాయ నమః ।
3. మాధవాయ నమః ।

క్రింది నామములను ధ్యానించేవలెను.

4. ఓం గోవిన్దాయ నమః ।
5. ఓం విష్ణవే నమః ।
6. ఓం మధుసూదనాయ నమః ।
7. ఓం త్రివిక్రమాయ నమః ।
8. ఓం వామనాయ నమః ।
9. ఓం శ్రీధరాయ నమః ।
10. ఓం హృషీకేశాయ నమః ।
11. ఓం పద్మనాభాయ నమః ।
12. ఓం దామోదరాయ నమః ।
13. ఓం సఙ్కర్షణాయ నమః ।
14. ఓం వాసుదేవాయ నమః ।
15. ఓం ప్రద్యుమ్నాయ నమః ।
16. ఓం అనిరుద్ధాయ నమః ।
17. ఓం పురుషోత్తమాయనమః।
18. ఓం అధోక్షజాయ నమః ।
19. ఓం నారసింహాయ నమః ।
20. ఓం అచ్యుతాయ నమః ।
21. ఓం జనార్దనాయ నమః ।
22. ఓం ఉపేన్ద్రాయ నమః ।
23. ఓం హరయేనమః ।
24. ఓం శ్రీకృష్ణాయ నమః ।

మహాగణాధిపతి పూజ

(ఒక పళ్ళెములో బియ్యమును (పావుకిలో) పోసి ఉంచేవలయును. పసుపుతో గణపతిని చేసి ఒక తములపాకుపైన ఉంచేవలయును)

మం ॥ ఓం దేవీం వాచమ జనయన్త దేవాస్తాం విశ్వరూపాః పశవో వదన్తి ।

సానోమన్ద్రేష మూర్జన్దుహానా ధేనుర్వాగస్మానుపసుష్టుతైతు ।

అయం ముహూర్తస్సుముహూర్తోఽస్తు ।

శ్లో॥ య శ్శివోనామ రూపాభ్యాం యాదేవీ సర్వమఙ్గళా ।
తయో స్సంస్మరణాన్నిత్యం సర్వతో జయమఙ్గళమ్ ॥
శ్లో॥ శుక్లామ్బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే ॥
శ్లో॥ యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయోభూతి ర్ధ్రువానీతి ర్మతిర్మమ ॥
శ్లో॥ స్మృతే సకలకల్యాణభాజనం యత్ర జాయతే ।
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥
శ్లో॥ సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమఙ్గళమ్ ।
యేషాం హృదిస్థో భగవాన్ మఙ్గళాయతనం హరిః ॥
శ్లో॥ లాభస్తేషాం జయస్తేషా ఙ్కుతస్తేషాం పరాభవః ।
యేషామిన్దీవరస్యామో హృదయస్థో జనార్దనః ॥
శ్లో॥ అపదా మపహర్తారం దాతారం సర్వసమ్పదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥
శ్లో॥ సర్వమఙ్గళ మాఙ్గళ్యే శివే సర్వార్థసాధకే ।
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే ॥
శ్లో॥ తదేవ లగ్నం సుదినం తదేవ తారాబల ఞ్చన్ద్రబలం తదేవ ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేఽఙ్ఘ్రియుగం స్మరామి ॥

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః । ఉమామహేశ్వరాభ్యాం నమః ।
వాణీహిరణ్యగర్భాభ్యాం నమః । శచీపురన్దరాభ్యాం నమః ।
అరున్ధతీవసిష్ఠాభ్యాం నమః । శ్రీ సీతారామాభ్యాం నమః ।
సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో మహాజనేభ్యో నమః ।

ఆచమ్య । *(వ్రతకర్త, ధర్మపత్ని మూడు మార్లు ఆచమనమును చేయవలయును)*
ఓం కేశవాయస్వాహా(నమః) ।....శ్రీ కృష్ణాయనమః ।

(కాసిని అక్షతలను కుడి అరచేతిలోకి తీసికొని, క్రింది శ్లోకమును పఠించే వలయును)

శ్లో॥ ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః యేతే భూమిభారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥
(శ్లో॥ భూతగ్రహ పిశాచాది విఘ్నకర్తృ నివారణమ్ ।
సకృన్మన్త్రం సముచ్చార్య ఆసనం పరికల్పయేత్ ॥)

(అక్షతలను వాసన చూసి ఎడమ భుజము మీదుగ వెనుకకు చేల్లవలయును. ప్రాణాయామమును చేయవలయును)

(శ్లో॥ భూమ్యాదేదూర్ధ్వలోకస్య ఉపరిస్థో దివాకరః ।
దశప్రణవ సంయుక్తం త్రిరావృత్యా పునః పునః ॥
అఙ్గుళ్యాగ్రై నాసికాగ్రం సంపీడ్య పాపనాశనమ్ ।
ప్రాణాయామ మిదం ప్రోక్తం ఋషిభిః పరికల్పితమ్ ॥)

మం ॥ ఓం భూః ।ఓం భువః ।ఓగ్ం సువః ।ఓం మహః । ఓం జనః ।ఓం తపః।

ఓగ్ం సత్యం । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥

మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం శుభే శోభనేముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వతమన్వన్తరే కలియుగే ప్రథమపాదే జమ్బూద్వీపే భారత వర్షే భరతఖణ్డే మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య ...... ప్రదేశే కృష్ణా (గఙ్గా) గోదా వర్యోర్మధ్యప్రదేశే స్వ (వసతి, శోభన) గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్రమానేన ... నామ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ భాద్రపద మాసే శుక్ల పక్షే చతుర్థియాం ... వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవఙ్గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ .....గోత్రః ....నామధేయః ధర్మపత్నీ సమేతః అహం శ్రీమతః .... గోత్రస్య .....నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య వర్షే వర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతా ముద్దిశ్య వర్షే వర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం, మమ సకుటుమ్బస్య క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సకల విద్యా వివేక జ్ఞాన సంప్రాప్త్యర్థం, సర్వకర్యేషు సర్వదా దిగ్విజయ ప్రాప్త్యర్థం, సమస్త మనో వాంఛా ఫల సిద్ధ్యర్థం, సమస్త మఙ్గళావాప్త్యర్థం, స్కాన్ద పురాణాన్తర్గత కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది వరసిద్ధి వినాయక షోడచోపచార పూజాఙ్కరిష్యే ।

(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)

ఆదౌ వ్రత నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతి పూజాఙ్కరిష్యే ।
(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)
తదఙ్గ కలశారాధన ఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*
(ఒక కలశపాత్రను పీఠమునకు యజమానికి మధ్య ముందు భాగములో ఒక తములపాకు మీద పెట్టవలయును. ఇది పూజాజల కలశము. ఆచమనము, సంకల్పమునకు తప్ప, ఉత్తరోత్తరా పూజా కార్యక్రమములో ఉపయోగించే జలమును ఈ కలశము నుండియే గ్రహించేవలయును)

కలశం గన్ధపుష్పాక్షతైరభ్యర్చ్య ।
కలశే ఉదకం పూరయిత్వా *(పై కలశపాత్రను నీటితో నింపవలయును).*
(కలశపాత్రను మూడు వైపుల గన్ధము, కుంకుమ, అక్షతలతో అలఙ్కరించే వలయును. కలశపాత్ర నీటిలో సువాసన గల పుష్పము, చందనము, తులసీ దళములను వేయవలయును)

కలశస్యోపరి హస్తం నిధాయ ।
(కలశపాత్రపైన అరచేయి బోర్లించి పెట్టవలయును. ఉంగరపు వేలును నీటిలో ముంచేవలయును. లేదా కలశపాత్ర పైన అరచేతులతో కూర్మ లేదా మత్స్య ముద్రను పట్టవచ్చును)

శ్లో॥ కలశస్యముఖే విష్ణుః కణ్ఠేరుద్రస్సమాశ్రితః ।
మూలేతత్ర స్థితోబ్రహ్మ మధ్యే మాతృగణాస్మృతాః ।
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసున్ధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ।
అఙ్గైశ్చసహితాస్సర్వే కలశామ్బుసమాశ్రితాః ।
సర్వేసముద్రా స్సరిత తీర్థానిచ నదా హ్రదాః ।
ఆయాన్తు దేవపూజార్థం దురితక్షయకారకాః ॥

మం ॥ ఆకలశేషుధావతి । పవిత్రే పరిషిచ్యతే । ఉక్థైర్యజ్ఞేషువర్ధతే । ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్న మాపోఽమృత మాప స్సమ్రాడాపో విరాడాపస్స్వరా డాపశ్ఛన్దాగ్ స్యాపో జ్యోతీగ్ష్యాపో యజూగ్ష్యాపస్సత్య మాపస్సర్వా దేవతాఆపో భూర్భువస్సువరాపఓమ్ ।

శ్లో॥ గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదేసిన్ధు కావేర్యా జలేఽస్మిన్ సంనిధిఙ్కురు ॥
శ్లో॥ కావేరీ తుఙ్గభద్రాచ కృష్ణవేణీచ గౌతమీ ।
భాగీరథీచ విఖ్యాతాః పఞ్చగఙ్గాః ప్రకీర్తితాః ॥

(కలశముపై నుంచిన చేతిని తీసి, ఒక తములపాకును కలశములోని నీటిలోముంచి తీసి, ఆ నీటిని, ...)

కలశోదకేన పూజాద్రవ్యాణి సమ్ప్రోక్ష్య ।

(.. పూజా ద్రవ్యముల పైన చేల్లవలయును)

దేవం సమ్ప్రోక్ష్య । *(పసుపు గణపతి పైన చేల్లవలయును)*

ఆత్మానంచ సమ్ప్రోక్ష్య ।

(తన శిరము పైన, ధర్మపత్ని శిరము పైన మరియు పూజలో పాల్గొనుచున్న పరివారము పైన చేల్లవలయును)

గణపతి ఆవాహన ఙ్కరిష్యే ।

మం ॥ ఏకదన్తాయవిద్మహే శూర్పకర్ణాయ ధీమహి ।
తన్నో దన్తిః ప్రచోదయాత్ ॥

శ్లో॥ హే హేరమ్బ త్వమేహ్యేహి అమ్బికా త్ర్యమ్బకాత్మజ ।
సిద్ధిబుద్ధిర్యుత త్ర్యక్ష సర్వలోకపితః పితః ॥
నాగాస్య నాగహారత్వం గణనాథం చతుర్భుజమ్ ।
భూషితస్స్వాయుధైర్దివ్యైః పాశాఙ్కుశ పరస్వధైః ॥
ఆవాహయామి పూజార్థం రక్షార్థఞ్చ గణాధిప ।
విఘ్నేశ్వరమహం వన్దే చిన్తితార్థ ప్రదాయకమ్ ।
శైలాత్మజా సుతం దేవం నిర్విఘ్నార్థం గణాధిపమ్ ॥

శ్రీమహాగణాధిపతయేనమః । సాఙ్గం సాయుధం సవాహనం సశక్తి పత్నీ పుత్ర పరివారసమేతం శ్రీమహాగణాధిపతి మావాహయామి స్థాపయామి పూజయామి ।

(పళ్ళెములోని బియ్యము మీద తములపాకుతో పాటు పసుపు గణపతిని ఉంచే వలయును)

తదఙ్గ ప్రాణప్రతిష్ఠాపనఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*

(ఒక తములపాకును కలశములోని నీటిలో ముంచి తీసి, పసుపు గణపతి పైన తగులకుండా కుడిచేతి వ్రేళ్ళతో ఆచ్ఛాదనలా పట్టుకొనవలయును)

మం ॥ ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనో ధేహిభోగమ్ ।
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త మనుమతే । మృళయానస్స్వస్తి । అమృతం
పై ప్రాణా అమృత మాపః । ప్రాణానేవ యథాస్థానముపహ్వాయతే॥

(శ్లో॥ శిరః శ్రోత్రం తథా నాసామోష్ఠం జిహ్వాం తథైవచ ।
కణ్ఠం కుక్షిఞ్చ హృదయం కటి బాహూ తథాఙ్గుళీన్ ।
ఊరూ జానూచ పాదాన్తం త త్తం న్యాసం వినిర్దిశేత్ ।)

(తములపాకును తిరిగి కలశములో ఉంచేవలయును. కుడిచేతిలోకి అక్షతలను తీసికొన వలయును. పసుపు గణపతి పైన ***'..భవ'*** *అనినప్పుడల్లా అక్షతలను వేయవలయును)*

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । స్థిరోభవ । వరదోభవ । సుముఖోభవ ।
సుప్రసన్నోభవ । మమ అభిముఖోభవ । స్థిరాసనఙ్కురు ।

శ్లో ॥ స్వామిన్ సర్వజగన్నాథ యవత్పూజావసానకమ్ ।
తావత్వం ప్రీతిభావేన బిమ్బేస్మిన్ సంనిధిఙ్కురు ॥
అభీప్సితార్థ సిద్ధ్యర్థం పూజితో యస్సురైరపి ।
సర్వ విఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః ॥

ధ్యానమ్

శ్లో॥ హరిద్రాభం చతుర్బాహుం హరిద్రావదన ప్రభుం
పాశాంకుశధరం దేవం మోదకం దంతమేవచ
భక్తాభయ ప్రదాతారం వందే విఘ్ననాశనం
ఓం హరిద్రాగణపతయే నమః

శ్లో॥ విఘ్నేశ విధి మార్తాణ్డ చన్ద్రోపేన్ద్ర వన్దిత ॥
నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రాహ్మణస్పతే ॥

మం ॥ ఓం గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవిఙ్కవీనా ముపమశ్రవ
స్తమమ్ । జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభి స్సీద
సాదనమ్ ॥

శ్రీమహాగణాధిపతయేనమః । ధ్యాయామి ।

(రెండు పుష్పములను పసుపు గణపతి పైన ఉంచి, నమస్కరించేవలయును)

ఆవాహయామి । *(అక్షతలను వేయవలయును)*

శ్రీమహాగణాధిపతయేనమః । నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి । *(అక్షతలను వేయవలయును)*

శ్రీమహాగణాధిపతయేనమః । పాదయోః పాద్యం సమర్పయామి । *(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువవలయును)*

శ్రీమహాగణాధిపతయేనమః । హస్తయోః అర్ఘ్యం సమర్పయామి । *(ముందటి వలెనే)*

శ్రీమహాగణాధిపతయేనమః । ముఖే ఆచమనీయం సమర్పయామి । *(ముందటి వలెనే)*

స్నానమ్

శ్రీమహాగణాధిపతయేనమః । స్నానం సమర్పయామి ।

(తములపాకుతో కలశములోని జలమును పసుపు గణపతి పైన తొమ్మిది మారులు క్రింది తొమ్మిది మన్త్రములు పఠించుతూ చిలుకరించేవలయును)

మం ॥ ఓం ఆపోహిష్ఠామ యోభువః । తానఊర్జేదధాతన । మహేరణాయ

చక్షసే । యోవశ్శివతమో రస స్తస్యభాజయతేహనః । ఉశతీరివ మాతరః ।

తస్మా అరఙ్గ మామ వో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయ థాచనః ।

శ్లో ॥ గఙ్గాది సర్వ తీర్థేషు ఆహృతై రమలై ర్జలైః ।
స్నానఙ్కురుష్వ భగవన్ గణాధిప నమోస్తుతే ॥

శ్రీమహాగణాధిపతయేనమః । స్నానానన్తరం ఆచమనీయం సమర్పయామి । *(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువ వలయును)*

వస్త్రమ్

మం ॥ అభివస్త్రా సువసనాన్య ర్షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః ।
అభిచన్ద్రాభర్తవేనో హిరణ్యా భ్యశ్వా న్రథినోదేవసోమ ।

శ్లో ॥ రక్తవస్త్రద్వయ ఞ్చారు దేవయోగ్యఞ్చ మఙ్గళమ్ ।
శుభప్రదం గృహాణత్వం లమ్బోదర హరాత్మజ ॥

శ్రీమహాగణాధిపతయేనమః । వస్త్రయుగ్మం సమర్పయామి ।

(తడిగన్ధముతో పాటు కుంకుమ అద్దిన రెండు చిన్న పత్తిఖండములను సమర్పించే వలయును. లేదా "వస్త్ర యుగ్మార్థం పుష్పయుగ్మం సమర్పయామి" అంటూ రెండు పుష్పములను సమర్పించేవలయును)

వస్త్రయుగ్మధారణానన్తరం ఆచమనీయం సమర్పయామి ।

(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువ వలయును)

యజ్ఞోపవీతమ్

మం ॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ ।
ఆయుష్య మగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥

శ్లో ॥ రాజితం బ్రహ్మసూత్రఞ్చ కాఞ్చన ఞ్చోత్తరీయకమ్ ।
గృహాణ సర్వ ధర్మజ్ఞ భక్తానామిష్ట దాయక ॥

శ్రీమహాగణాధిపతయేనమః । యజ్ఞోపవీతం సమర్పయామి ।

(గన్ధము కుంకుమలను అద్దిన, నిజమైన యజ్ఞోపవీతము గాని, జపమాల వంటి ప్రత్తితో చేసిన సూత్రమును గాని సమర్పించేవలయును. లేదా యజ్ఞోపవీతార్థం అక్షతాన్ సమర్పయామి అని అక్షతలను సమర్పించేవలయును)

శ్రీమహాగణాధిపతయేనమః । యజ్ఞోపవీతధారణానన్తరం ఆచమనీయం సమర్పయామి ।

(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువ వలయును)

గన్ధమ్

మం ॥ గన్ధద్వారాన్దురా ధర్షా న్నిత్యపుష్టా ఙ్కరీషిణీమ్ ।
ఈశ్వరీగ్ం సర్వభూతానాన్తామిహోపహ్వాయే శ్రియమ్ ॥

శ్లో ॥ శ్రీగన్ధ ఞ్చన్దనోన్మిశ్రం కర్పూరేణ సుసంయుతమ్ ।
విలేపయ సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీమహాగణాధిపతయేనమః । శ్రీగన్ధం ధారయామి ।

(పసుపు గణపతికి తడి చన్దనమును అద్దవలయును)

అక్షతాన్

మం ॥ ఓం ఆయనే తేపరాయణే దూర్వారోహన్తుపుష్పిణీః ।
హ్రదాశ్చపుణ్డరీకాణి సముద్రస్య గృహాఇమే ॥

శ్లో॥ అక్షతా న్ధవళా న్దివ్యా న్శాలీ న్తణ్డుల నిర్మితాన్ ।
గృహాణ పరమానన్ద ఈశపుత్ర నమోస్తుతే ॥

శ్రీమహాగణాధిపతయేనమః । గన్ధస్యోపరి అలఙ్కరణార్థం కుఙ్కుమాక్షతాన్ సమర్పయామి ।

(పసుపు గణపతికి కుంకుమను అద్ది, అక్షతలను వేయవలయును)

పుష్పైః పూజయామి । అక్షతైః పూజయామి ।

(క్రింది నామములతో గణపతికి ఒక్కొక్క నామమునకు రెండు పూలు, రెండు గరిక పోచేలు, అక్షతలను సమర్పించేతూ పూజింపవలయును)

ఓం సుముఖాయనమః । ఓం ఏకదన్తాయనమః । ఓం కపిలాయనమః । ఓం గజకర్ణకాయనమః । ఓం లమ్బోదరాయనమః । ఓం వికటాయనమః । ఓం విఘ్నరాజాయనమః । ఓం గణాధిపాయనమః । ఓం ధూమకేతవేనమః । ఓం గణాధ్యక్షాయనమః । ఓం ఫాలచన్ద్రాయనమః । ఓం గజాననాయనమః । ఓం వక్రతుణ్డాయనమః । ఓం శూర్పకర్ణాయనమః । ఓం హేరమ్బాయనమః । ఓం స్కన్దపూర్వజాయనమః । ఓం సర్వసిద్ధిప్రదాయకాయనమః। ఓం కుమార గురవేనమః । ఓం వినాయకాయనమః । ఓం మహాగణాధిపతయేనమః ।

నానావిధ పరిమళ పత్ర దూర్వా పుష్పాక్షత పూజాం సమర్పయామి ।

ధూపమ్

శ్లో॥ వనస్పత్యుద్భవై ర్దివ్యై ర్నానాగన్ధై స్సుసంయుతః ।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ॥

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । ధూపమాఘ్రాపయామి ।
(రెండు అగరువత్తులను లేదా సాంబ్రాణిని వెలిగించి, ఆ ధూపమును గణపతి వైపు చేతితో వీయవలయును)

దీపమ్

శ్లో॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం ప్రియమ్ ।
గృహాణ మఙ్గళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । దీపం దర్శయామి ।
(ఆవునేతితో మూడువత్తులను వేసి వెలిగించి గణపతికి చూపవలయును)
(లేదా కర్పూర దీపమును చూపించేవచ్చును.

శ్లో॥ కర్పూరవాసితం యుక్తం కాంస్యపాత్ర స్థితం శుభమ్ ।
గృహాణ మఙ్గళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥)

ధూపాఘ్రాణ, దీప దర్శనానన్తరం ఆచమనీయం సమర్పయామి ।
(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

నైవేద్యమ్

(గణపతికి ఎదురుగా ఒక పాత్రలో తములపాకు మీద బెల్లపు తునకను ఉంచి క్రింది మన్త్రమును చేదువుతూ తములపాకుతో కలశములోని జలమును ప్రోక్షించేవలయును)

(పురాణోక్తం: పుణ్డరీకాక్ష గోవిన్ద వాసుదేవ జనార్దన ।
మయార్పితమిదం ద్రవ్యం పవిత్రం కురు సర్వదా ॥ గోవిన్ద గోవిన్ద గోవిన్ద,
ప్రోక్ష్య, పరిషిచ్య, నమోనమ శ్రీపుణ్డరీకాక్ష పుణ్డరీకాక్షాయ నమః ।
శ్రీమహాగణాధిపతయేనమః । యథాభాగం గుడోపహారం నివేదయామి।)
మం ॥ ప్రాణాయ నమః । ...సమానాయ నమః ।
మధ్యేమధ్యే పానీయం సమర్పయామి । ఉత్తరాపోశనం సమర్పయామి ।)

మం ॥ ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।
ధియోయోనః ప్రచోదయాత్ । కలశోదకేన సమ్ప్రోక్ష్య ।

(క్రింది మన్త్రమును చేదువుతూ బెల్లపుతునక ఉన్న తములపాకు చుట్టూ ఉద్ధరణితో కలశములోని నీటిని ప్రదక్షిణముగా ప్రోక్షించేవలయును)

మం ॥ సత్యం త్వర్తేన పరిషించామి । (రాత్రి: ఋతంత్వా సత్యేన పరిషించామి) కలశోదకేన పరిషిచ్య ।

ఓం శ్రీమహాగణాధిపతయేనమః ।

మం ॥ అమృతమస్తు ।

(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

మం ॥ అమృతోపస్తరణమసి ।

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । యథాభాగం గుడోపహారం నివేదయామి ।

(క్రింది అయిదు మన్త్రములతో బెల్లపు తునకను గణపతికి, తములపాకుతో చూపుతూ నివేదించేవలయును)

మం ॥ ఓం ప్రాణాయస్వాహా। ఓం అపానాయస్వాహా। ఓం వ్యానాయస్వాహా ।

ఓం ఉదానాయస్వాహా । ఓం సమానాయస్వాహా ।

మధ్యేమధ్యే పానీయం సమర్పయామి ।

(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి గణపతికి చూపి ఒక పాత్రలోకి విడువ వలయును)

మం ॥ అమృతాపిధానమసి ।

ఉత్తరాపోశనం సమర్పయామి । *(ముందటి వలెనే)*

హస్తౌ ప్రక్షాళయామి । *(ముందటి వలెనే)*

పాదౌ ప్రక్షాళయామి । *(ముందటి వలెనే)*

ఆచమనీయం సమర్పయామి । *(ముందటి వలెనే)*

తామ్బూలమ్

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళైర్యుతమ్ ।
ముక్తాచూర్ణ సమాయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్ ॥

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । తామ్బూలం సమర్పయామి ।

(పూగీఫలము, లవఙ్గము, ఏలకులు, పచ్చకర్పూరము మొదలుగా గల తాంబూల ద్రవ్యములతో ఐదు లేత తములపాకుల తాంబూలమును సమర్పించేవలయును)

తామ్బూలచర్వణానన్తరం ఆచమనీయం సమర్పయామి ।

(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

నీరాజనమ్

(హారతిపాత్రలో తగినంత కర్పూరమును వేసి వెలిగించి హారతిగాచూపవలయును)

శ్లో॥ నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితమ్ ।
తుభ్యం దాస్యామ్యహం దేవం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

మం ॥ హిరణ్యపాత్రం మధోః పూర్ణం దదాతి । మధవ్యో సానీతి । ఏకథా బ్రహ్మణ ఉపహరతి । ఏకధైవ యజమాన ఆయుస్తేజోదధాతి । సామ్రాజ్యం భోజ్యం స్వారాజ్యం వైరాజ్యమ్ । పారమేష్ట్యగ్ం రాజ్యం మహారాజ్య మాధిపత్యమ్ । సమ్రాజఞ్చ విరాజఞ్చాభి శ్రీర్యాచనో గృహే । లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ం సృజామసి ॥

ఓం శ్రీమహాగణాధిపతయేనమః । కర్పూర ఆనన్దనీరాజనం దర్శయామి ।
నీరాజ దర్శనానన్తరం ఆచమనీయం సమర్పయామి ।
(కలశములోని నీటిని ఉద్ధరణితో తీసి చూపి ఒక పాత్రలోకి విడువవలయును. కర్త, పరివారము అందరూ నీరాజనమును భక్తితో నమస్కరించి కనులకు అద్దుకొనవలయును)

మన్త్రపుష్పమ్

(కుడి అరచేతిలోకి ఒక పుష్పమును, ఒక నాణెమును తీసికొని, లేచి నిలబడి, ఎడమ అరచేతిలో కుడి అరచేతిని ఉంచి ఈ క్రింది శ్లోకపఠనము పూర్తి అయిన పిమ్మట గణపతికి సమర్పించవలయును)

శ్లో॥ సుముఖ శ్చైకదన్తశ్చ కపిలో గజకర్ణకః ।
లమ్బోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ॥
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచన్ద్రో గజాననః ।
వక్రతుణ్డ శ్శూర్పకర్ణో హేరమ్బ స్కన్దపూర్వజః ॥
షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి ।
విద్యారమ్భే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా ॥
సఙ్గ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే ।

మహాగణాధిపతి పాదారవిన్దయోః సువర్ణ దివ్యమన్త్రపుష్పం సమర్పయామి ।
(పుష్పము, నాణెములను గణపతికి సమర్పించవలయును)

ఆత్మప్రదక్షిణమ్

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాన్తర కృతానిచ ।
తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసమ్భవః ।
త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప ॥

శ్రీమహాగణాధిపతయేనమః । ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ।

(కర్త, పత్ని, పరివారము నిలబడి చేతులు జోడించి మూడుమారులు ఆత్మ ప్రదక్షిణము, అనగా తమచుట్టూ తాము ప్రదక్షిణముగా తిరుగుట, చేయ వలయును. తరువాత కూర్చుని, ఎడమ చేతితో ఉద్ధరణితో కలశములోని జలమును తీసికొని)

శ్లో॥ విఘ్నేశ్వరాయ వరదాయ సురప్రియాయ । లమ్బోదరాయ సకలాయ జగద్ధితాయ । విద్యాధరాయ వికటాయచ వామనాయ । గౌరీసుతాయ గణనాథ నమో నమస్తే ॥

శ్లో॥ యస్య స్మృత్యాచ నామోక్త్యా తపో పూజా క్రియాదిషు ।
న్యూనం సమ్పూర్ణతాం యాతి సద్యో వన్దే గణాధిపమ్ ॥
మన్త్రహీన క్క్రియాహీనం భక్తిహీనం గణాధిప ।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా ధ్యానాఽవాహనాది షోడశోపచారపూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు ।

(ఉద్ధరణిలోని నీటిని కుడిఅరచేతిలోకి పోసికొని, వ్రేళ్ళమీదుగా క్రిందికి పాత్రలోకి విడువవలయును)

మమ (యజమానస్య) మహాగణాధిపతి ప్రసాదసిద్ధిరస్తు ।
ఉత్తరే శుభకర్మణ్యావిఘ్న మస్త్వితి భవన్తో బ్రువన్తు ।

ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు ।
శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణాతు ।
(బ్రహ్మగారు కర్తకూ, పరివారమునకూ గణపతి పూజాక్షతలను శిరమువైన వేయ వలయును)

శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి ।
(గణపతి పూజాక్షతలను వేయించుకుంటున్నప్పుడు కర్త, పరివారము చెప్పవలయును)

ఆశీర్వచనమ్

మం ॥ శతమానం భవతి । శతాయుః పురుషశ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ॥

(శ్రీర్వర్ధ యాయుష్యం చారోగ్యం యథా శోభమానం । భూయాత్తే ధాన్యం ధనం పశుం బహుపుత్రలాభం శతసంవత్సరం దీర్ఘమాయుః ॥)
(బ్రహ్మ గారు కర్తకూ, పరివారమునకూ ఆశీరక్షతలను శిరమువైన వేయ వలయును)

ఉద్వాసనమ్

మం ॥ యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ।
తేహనాకం మహిమాన స్సచన్తే యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః ।

(శ్లో॥ దేవా యజ్ఞేనాఽయజన్త యజ్ఞంపై యజ్ఞపూరుషమ్ ।
తే ధర్మాః ప్రథమే హ్యాసన్ సతాం లోకానువర్తినామ్ ॥
సచన్తేహి మహాత్మానో నాక మానన్ద చిద్ఘనమ్ ।
యత్రపూర్వే స సాధ్యాశ్చ సన్తి దేవాస్సనాతనాః ॥)

శ్లో ॥ వక్రతుణ్డ మహాకాయ సూర్యకోటి సమప్రభ ।
నిర్విఘ్నఙ్కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

శ్లో॥ యాంతు దేవగణా స్సర్వే పూజామాదాయ మత్కృతాం
ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం పునరాగామనాయచ ॥

శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి ।
(పసుపు గణపతిని ఉంచిన తములపాకును తూర్పువైపుకు లేదా ఉత్తరము వైపునకు కొంచెము జరుపవలయును.)

మం ॥ తత్పురుషాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి । తన్నో దన్తిః ప్రచోదయాత్ ॥ సహస్ర పరమాదేవీ శతమూలా శతాఙ్కురా । సర్వగ్ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్న నాశనీ ।

శోభనార్థం పునరాగమనాయచ । *(నమస్కరించేవలయును).* ఓం తత్సత్ ।

(తరువాత గణపతిని ఈశాన్య భాగంలో పీఠం మీద ఉంచవలెను.)

ప్రతిమా శోధనమ్ ।

శ్లో॥ దధి సర్పి ర్మధుః క్షీరైః శర్కరేణ ఫలైస్సహ ।
ప్రక్షాళనం ప్రకుర్వీత ప్రతిమాం శోధయేత్తతః ॥

ఆచమ్య । ఓం కేశవాయ స్వాహా (నమః) ।...శ్రీ కృష్ణాయనమః ।
పూర్వోక్త ఏవఙ్గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీ **వరసిద్ధి వినాయక** వ్రతఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*
వ్రతాఙ్గత్వేన అగ్నితప్తన తాడన భేదనాది దోషపరిహారార్థం **వరసిద్ధి వినాయక** ప్రతిమాశోధన ఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*

(వినాయక (మృత్తికా) *ప్రతిమను ఒక తములపాకులో ఉంచి, దానిని హరివాణములో పెట్టుకొని, తములపాకుతో పంచామృతములను ప్రతిమమీద చిలుకరించే వలయును. పంచామృతములను విడివిడిగా సిద్ధముగా అందుబాటులో ఉంచుకొన వలయును)*

మం ॥ దధిక్రావ్ణ్ణో అకారిషమ్ జిష్ణోరశ్వస్య వాజినః ।
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥

శ్లో॥ పయసస్తు సముద్భూతం మధురామ్లం శశిప్రభమ్ ।
దధ్యానీతం మయాదేవ స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
దధ్నా స్నపయామి । *(ఆవుపెరుగుతో)*

మం ॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ
పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః ॥

శ్లో॥ నవనీత సముత్పన్నం సర్వ సంతోషకారకమ్ ।
ఘృతం తుభ్యం ప్రదాస్యామి స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
ఆజ్యేన స్నపయామి । *(ఆవునేతితో)*

మం ॥ మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః । మాధ్వీర్న స్సన్త్వో షధీః । మధునక్తముతోషసి మధు మత్పార్థివగ్ం రజః । మధుద్యౌరస్తునః పితా । మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః । మాధ్వీర్గావో భవన్తునః ॥

శ్లో॥ పుష్పరేణు సముద్భూతం సుస్వాదు మధురం మధుః ।
తేజః పుష్టికరం దివ్యం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
మధునా స్నపయామి *(తేనెతో)*

మం ॥ ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమ వృష్ణియమ్ ।
భవా వాజస్య సఙ్గథే ॥

శ్లో॥ కామధేను సముద్భూతం సర్వేషాం జీవనం పరమ్ ।
తేజః పుష్టికరం దివ్యం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
క్షీరేణ స్నపయామి । *(ఆవుపాలతో)*

మం ॥ స్వాదుఃపవస్వ దివ్యాయ జన్మనే స్వాదురిన్ద్రాయ సుహవీతునామ్నే । స్వాదుర్మిత్రాయ వరుణాయవాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః।

శ్లో॥ ఇక్షుసార సముద్భూతా శర్కరా పుష్టిదా శుభా ।
మలాపహారికా దివ్యా స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
శర్కరయా స్నపయామి । *(చక్కెరతో)*

మం ॥ యాఃఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో॥ నారికేళ ఫలోద్భూతా త్రినేత్ర హర సమ్మిత ।
శిఖయా దురితం సర్వం పాపం పీడాఞ్చమేనుద ॥
నారికేళ జలేన స్నపయామి । *(లేత కొబ్బరిబొండాము నీటితో)*

శుద్ధోదక స్నానమ్

పఞ్చామృత ప్రక్షాళనానన్తరం శుద్ధోదక ప్రక్షాళన ఙ్కుర్యాత్ ।

శ్లో॥ తీర్థోదకైః కాఞ్చన కుమ్భ సంస్థైః సువాసితైర్దేవ కృపా రసార్ద్రైః ।
మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠ్యూత నదీప్రవాహః ॥

(తములపాకుతో కలశములోని జలముతో ప్రతిమను తొమ్మిదిమారులు క్రింది మన్త్రములతో అభిషేకించేవలయును లేదా ప్రోక్షించేవలయును)

మం ॥ ఓం ఆపోహిష్ఠామ యోభువః । తానఊర్జేదధాతన । మహేరణాయ చక్షసే । యోవశ్శివతమో రస స్తస్యభాజయతేహనః । ఉశతీరివ మాతరః । తస్మా అరఙ్గ మామ వో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయ థాచనః ।

ప్రక్షాళ్య । *(ప్రతిమను కలశజలముతో కడిగి, శుభ్రమైన వస్త్రముతో తడి లేకుండా తుడువవలయును.* పచ్చి మట్టి ప్రతిమ ఐతే పైపైన పొడిగుడ్డతో సున్నితంగా అద్దితే చాలును)

అలఙ్కృత్య । *(ప్రతిమకు నుదుటి మీద చన్దనము, కుంకుమను పెట్టవలయును)*
తదఙ్గ పీఠార్చనఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*

పీఠార్చనమ్

స్యోనాపృథివీతి భూమి మభిమన్త్ర్య ।

(అక్షతలను కుడి అరచేతిలోకి తీసికొని క్రింది మన్త్రమును చేదివి)

మం ॥ స్యోనాపృథివి భవానృక్షరా నివేశనీ । యచ్ఛానశ్శర్మసప్రథాః ।

మం ॥ మహీద్యౌః పృథివీచన ఇమం యజ్ఞం మిమిక్షితామ్ ।
పిపృతాంనో భరీమభిః ॥

శ్లో॥ సర్వకర్మ సముద్భూతే సర్వ సస్యాభి వృద్ధయే ।
దేహిమే సర్వ సౌభాగ్య మస్మిన్కర్మణి మేదినీ ॥

(పీఠము పైన అక్షతలను చేల్లవలయును)

అభివస్త్రా ఇతి వస్త్ర మభిమన్త్ర్య ।

(పీఠము మీద తెల్లని, అంచుగల, నూతన వస్త్రమును పరుపవలయును)

మం ॥ అభివస్త్రా సువసనాన్య ర్షాభిధేనూస్సుదుఘాః పూయమానాః ।
అభిచన్ద్రాభర్తవేనో హిరణ్యాభ్యశ్వా న్రథినోదేవసోమ ॥

శ్లో॥ శుక్లవస్త్రద్వయఞ్చారు దేవయోగ్యఞ్చ మఙ్గలమ్ ।
మనోహరం శుభప్రద మలఙ్కృత్య మిదంపీఠమ్ ॥

(వస్త్రము పైన అక్షతలను చేల్లవలయును)

ఓషధయ ఇతి తణ్డులాన్యభిమన్త్ర్య ।

(పీఠము మీద పరచిన వస్త్రము పైన బియ్యమును పరుపవలయును)

(అక్షతలను కుడి అరచేతిలోకి తీసికొని క్రింది మన్త్రమును చదివి)

మం ॥ ఓషధయ స్సంవదన్తే సోమేన సహరాజ్ఞా ।
యస్మైకరోతి బ్రాహ్మణస్తగ్ం రాజన్పారయామసి ।

శ్లో॥ ధాన్యౌషధి మనుష్యాణాం జీవనం పరమం స్మృతమ్ ।
క్షిప్తం యత్కార్యసమ్భూతం పీఠేచ ప్రక్షిపామ్యహమ్ ॥

(పీఠము మీద పరచిన వస్త్రము మీది బియ్యము పైన చేల్లవలయును)
(పైపీఠముపైన క్రింది మన్త్రములతో 'నమః' అనినప్పుడల్లా, పుష్పాక్షతలను చేల్లుతూ పీఠమును పూజించేవలయును)

ఆధార శక్త్యైనమః । కూర్మాయ నమః । మణ్డూకాయ నమః । కాలాగ్ని రుద్రాయ నమః । అనన్తాయ నమః । పృథివ్యై నమః । సుధాసముద్రాయ నమః । రత్న ద్వీపాయ నమః । కల్పవృక్షాయ నమః । మణిప్రాసాదనాయ నమః । రత్నపీఠాయ నమః । రత్నపీఠే ఋగ్వేదమయ పూర్వద్వారే ద్వారశ్రియై నమః । గణేశాయనమః ।

స్కన్దాయ నమః । యజుర్వేదమయ దక్షిణద్వారే ద్వారశ్రియై నమః । బలాయ నమః । ప్రబలాయనమః । సామవేదమయ పశ్చిమద్వారే ద్వారశ్రియై నమః । చణ్డాయ నమః । ప్రచణ్డాయ నమః । అధర్వణవేదమయ ఉత్తరద్వారే ద్వారశ్రియై నమః । నన్దినే నమః । మహాకాళాయ నమః । ద్వారశాఖాసు గం గణపతయేనమః । భం భారత్యై నమః । లం లక్ష్మ్యై నమః । నన్దినే నమః । ధర్మాయ నమః । జ్ఞానాయ నమః । వైరాగ్యాయ నమః । ఐశ్వర్యాయ నమః । పద్మాయ నమః । ఆనన్దకన్దాయ నమః । జ్ఞాననాళాయ నమః । సవికారాయ నమః । పుష్పేభ్యోనమః । ప్రకృత్యాత్మక పత్రేభ్యో నమః । దళేభ్యో నమః । కేసరేభ్యో నమః । కర్ణికాయై నమః । కర్ణికామధ్యే అం అగ్నిమణ్డలాయ నమః । ఉం సూర్యమణ్డలాయ నమః । మం సోమమణ్డలాయ నమః । సం సత్వాయ నమః । రం రజసే నమః । తం తపసే నమః । ఆం ఆత్మనే నమః । అం అన్తరాత్మనే నమః । పం పరమాత్మనే నమః । హ్రీం జ్ఞానాత్మనే నమః । మం మాయాతత్త్వాయ నమః । విం విద్యాతత్త్వాయ నమః । పం పరమ తత్త్వాయ నమః । ఓం నమోభగవతే సకల గుణాత్మక శక్తియుక్తాయ అనన్తాయ యోగపీఠాత్మనే నమః । సర్వాధార పీఠాధిష్ఠాన దేవతాభ్యో నమః । నానావిధపరిమళ గన్ధపుష్పాక్షతాన్ సమర్పయామి ।

మం ॥ ఋతగ్ం సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణ పింగళమ్ ।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వ రూపాయవై నమోనమః ॥

ఓం నమస్సాఙ్గాయ సపరివారాయ శ్రీ **వరసిద్ధి వినాయక** పరబ్రహ్మణే నమః । ఏహ్యేహి ఆగఛ్ఛాఽగఛ్ఛ । సాన్నిధ్యఙ్కురు కురుస్వాహా ।

ప్రతిమాసహిత కలశావాహనమ్ ।

మధ్యే కలశం నిధాయ ।

మం ॥ ఆకలశేషుధావతి శ్యేనోవర్మ విగాహతే । అభిద్రోణా కనిక్రదతు ॥

ఇతి కలశం సంస్థాప్య । *(పీఠము మధ్యలో కలశపాత్రను పెట్టవలయును)*

ఆకలశేష్వితి కలశ మభిమన్త్ర్య ।

(క్రింది మన్త్రమును పఠిస్తూ కలశపాత్రను అభిమన్త్రించవలయును)

మం ॥ ఓం ఆకలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే । ఉక్థైర్యజ్ఞేషువర్ధతే ॥

ఆపోవా ఇతి జలం పూరయిత్వా ।

(క్రింది మన్త్రమును పఠిస్తూ కలశపాత్రలో జలమును నింపవలయును)

మం ॥ ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్న మాపోఽ మృత మాప స్సమ్రాడాపో విరాడాపస్స్వరా డాపశ్ఛన్దాగ్ స్యాపో జ్యోతీగ్ ష్యాపో యజూగ్ ష్యాపస్సత్య మాపస్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్ ।

(శ్లో॥ జీవనం సర్వ జీవానాం పావనం పవనాత్మకమ్ ।
బీజం సర్వౌషధీనాఞ్చ తజ్జలం పూరయామ్యహమ్ ।

తస్మిన్జలే **గణేశ** గాయత్రీం లిఖేత్ ।

(చూపుడు వ్రేలితో క్రింది మన్త్రమును పఠిస్తూ జలమువైన వ్రాయవలయును)

మం ॥ తత్పురుషాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి । తన్నో దన్తిః ప్రచోదయాత్ ॥

శ్లో॥ **వక్రతుండమహాకాయ సూర్యకోటి సమప్రభ**
నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు సర్వదా।

ఇత్యభిమన్త్ర్య । *(క్రింది మన్త్రమును పఠిస్తూ కలశ జలమును అభిమన్త్రించే వలయును)*

మం ॥ ఓం ఇమంమేగఙ్గే యమునే సరస్వతి శుతుద్రిస్తోమగ్ం సచతా పరుష్ణియా ।అసిక్నియా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణుహ్యాసుషోమయా।

(శ్లో॥ గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదేసిన్ధు కావేర్యా జలేఽస్మిన్ సంనిధిఙ్కురు ॥)

గన్ధద్వారామితి గన్ధం నిక్షిప్య ।

మం ॥ గన్ధద్వారాన్దురాధర్షా న్నిత్యపుష్టాఙ్కరీషిణీమ్ ।

ఈశ్వరీగ్ం సర్వభూతానా న్తామిహోపహ్వయే శ్రియమ్ ॥

శ్లో॥ శ్రీఖణ్డం చన్దనం దివ్యం గన్ధాఢ్యం సుమనోహరమ్ ।
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రక్షిపామ్యహమ్ ॥

శ్రీగన్ధం నిక్షిప్య । *(కలశ జలములో చందన గన్ధమును కలుపవలయును)*

ఆయనేతి అక్షతాన్ నిక్షిప్య ।

మం ॥ ఓం ఆయనే తేపరాయణే దూర్వారోహన్తుపుష్పిణీః ।
హ్రదాశ్చపుణ్డరీకాణి సముద్రస్య గృహాఇమే ॥

శ్లో॥ అక్షతోఽసి స్వభావేన భక్తానా మక్షతం పదమ్ ।
దదాసి నాథ మద్దత్తై రక్షతైః ప్రక్షిపామ్యహమ్ ॥

అక్షతాన్ నిక్షిప్య । *(కలశ జలములో అక్షతలను వేయవలయును)*

యోపాం పుష్పంవేద ఇతి పుష్పాణి నిక్షిప్య ।

మం ॥ యోపాం పుష్పం వేద । పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్భవతి ॥

శ్లో॥ వివిధం పుష్ప సంజాతం దేవానాం ప్రీతి వర్ధనమ్ ।
క్షిప్ర యత్కార్య సమ్భూతం కలశే నిక్షిపామ్యహమ్ ॥

పుష్పాణి నిక్షిప్య । *(కలశజలములో సువాసన గల పుష్పములను వేయవలయును)*

యాః ఫలి నీర్యా ఇతి పూగీఫలం నిక్షిప్య ।

మం ॥ యాఃఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో॥ పూగీ ఫల మిదం దివ్యం పవిత్రం పాపనాశనమ్ ।
పుత్ర పౌత్రాది ఫలదం కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

పూగీఫలం నిక్షిప్య । *(కలశ జలములో పూగీఫలమును వేయవలయును)*

హిరణ్యగర్భ ఇతి హిరణ్యమ్ నిక్షిప్య ।

మం ॥ ఓం హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్ ।

సదాధార పృథివీం ద్యాముతేమాం కస్మైదేవాయ హవిషా విధేమ ॥

శ్లో॥ హిరణ్యాగర్భ గర్భస్థం హేమబీజం విభావసోః ।
అనన్త పుణ్యాఫలద మతశ్శాన్తిం ప్రయచ్ఛమే ॥
హిరణ్యం నిక్షిప్య । *(కలశ జలములో సువర్ణమును వేయవలయును)*

మం ॥ సహిరత్నానిదాశుషే ।సువాతి సవితా భగః ।తంభాగం చిత్రమీమహే ॥

శ్లో॥ కనకం కులిశం నీలం పద్మరాగఞ్చ మౌక్తికమ్ ।
గోమేదకం ప్రవాళఞ్చ మరకతఞ్చ వైడూర్యమ్ ।
ఏతాని నవ రత్నాని కలశే ప్రక్షిపామ్యహమ్ ॥
నవరత్నాని నిక్షిప్య । *(కలశ జలములో నవరత్నములను వేయవలయును)*

పఞ్చామృతమన్త్రైః పఞ్చామృతాని నిక్షిప్య ।

క్షీరమ్

మం ॥ ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృష్ణియం ।

భవా వాజస్య సఙ్గథే ॥

శ్లో॥ కామధేను సముద్భూతం సర్వేషాం జీవనం పరమ్ ।
తేజః పుష్టికరం దివ్యం కలశే ప్రక్షిపామ్యహమ్ ॥
క్షీరం నిక్షిప్య । *(కలశ జలములో ఆవుపాలను పోయవలయును)*

దధిః

శ్లో॥ పయసస్తు సముద్భూతం మధురామ్లం శశిప్రభమ్ ।
దధ్యానీతం మయాదేవ కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

మం ॥ దధిక్రావుణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః ।

సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥

దధిర్నిక్షిప్య । *(కలశ జలములో ఆవుపాల పెరుగును పోయవలయును)*

ఆజ్యమ్

మం ॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా

త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః ॥

శ్లో॥ నవనీత సముత్పన్నం సర్వసంతోష కారకమ్ ।

ఘృతం తుభ్యం ప్రదాస్యామి కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

ఆజ్యం నిక్షిప్య । *(కలశ జలములో ఆవునేతిని పోయవలయును)*

మధుః

మం ॥ మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః ।మాధ్వీర్నస్సన్త్వోషధీః।
మధునక్తముతోషసి మధు మత్పార్థివగ్ం రజః । మధుద్యౌరస్తునః పితా ।
మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః ।మాధ్వీర్గావో భవన్తునః ॥

శ్లో॥ తరుపుష్ప సముద్భూతం సుస్వాదు మధురం మధుః ।

తేజః పుష్టికరం దివ్యం కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

మధుర్నిక్షిప్య । *(కలశ జలములో తేనెను పోయవలయును)*

శర్కరా

మం ॥ స్వాదుఃపవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవీతునామ్నే ।
స్వాదుర్మిత్రాయ వరుణాయవాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః।
మం ॥ తాశ్శర్కరాఽభవన్ తచ్ఛర్కరాణాగ్ం శర్కరత్వమ్ వజ్రోవైశర్కరాః।
పశురగ్నిర్యచ్ఛర్కరాభి రగ్నిం పరిమినోతి । వజ్రేణై వాస్మైపశూన్ పరిగృహ్ణాతి
। తస్మాద్వజ్రేణ పశవః । పరిగృహీతాస్తస్మాత్స్థేయానస్థేయ సోనోప హరతే
త్రిసప్తాభిః పశుకామస్య ॥

శ్లో॥ ఇక్షుసార సముద్భూతా శర్కరా పుష్టిదా శుభా ।

మలాపహారికా దివ్యా కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

శర్కరాన్నిక్షిప్య । *(కలశ జలములో చక్కెరను కలుపవలయును)*

పఞ్చపల్లవాని

మం ॥ ఓం అశ్వత్థేవో నిషదనం పర్ణేవో వసతిః కృతా ।

గోభాజ ఇత్కిలాసథ యత్సనవథ పూరుషమ్ ॥

శ్లో॥ అశ్వత్థోదుంబర ప్లక్ష చూత న్యగ్రోధ పల్లవాః ।

పఞ్చభంగా ఇతి ప్రోక్తాః కలశే ప్రక్షి పామ్యహమ్ ॥

పఞ్చపల్లవాని నిక్షిప్య । *(కలశ జలములో పంచపల్లవములను వేయవలయును)*

దూర్వా

మం ॥ సహస్ర పరమా దేవీ శతమూలా శతాఙ్కురా । సర్వగ్ం హరతు మే

పాపం దూర్వా దుస్స్వప్న నాశనీ ॥ కాణ్డాత్కాణ్డా త్ప్రరోహన్తీ పరుషః పరుషః

పరి । ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేనచ ॥

శ్లో॥ దూర్వేహ్యమృత సంపన్నే శతమూలే శతాఙ్కురే ।

శతపాతక సంహన్త్రిం కలశే ప్రక్షిపామ్యహమ్ ॥

దూర్వాం నిక్షిప్య । *(కలశ జలములో గరిక పోచేలను వేయవలయును)*

యాఃఫలినీర్యేతి నారికేళంనిధాయ ।

మం ॥ యాఃఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః ।

బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో॥ పిధానం సర్వవస్తూనాం సర్వ కార్యార్థ సాధనమ్ ।

సమ్పూర్ణ కలశో యేన పాత్రే తత్కలశోపరి ॥

శ్లో॥ నారికేళ తరూద్భూతా త్రినేత్ర హర సమ్మిత ।

శిఖయా దురితం సర్వం పాపం పీడాఞ్చ మే నుద ॥

నారికేళం నిధాయ । *(కలశముపైన కొబ్బరికాయను తూర్పువైపునకు శిఖ ఉండునట్లు అడ్డముగా పెట్టవలయును)*

అభివస్త్రా ఇతి కఞ్చుకం నిధాయ ।

మం ॥ అభివస్త్రా సువసనాన్య ర్షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః ।
అభిచన్ద్రాభర్తవేనో హిరణ్యా భ్యశ్వా న్రథినోదేవసోమ ।

మం ॥ సుమఙ్గలీరియం వధూరిమాగ్ం సమేతపశ్యత ।
సౌభాగ్య మస్యై దత్వా యాథాస్తం విపరేతన ॥

శ్లో॥ వేదసూక్త సమాయుక్తే యజ్ఞ సామసమన్వితే ।
సర్వవర్ణప్రదే దేవ వాససీ ప్రతిగృహ్యతామ్ ॥

కఞ్చుకం నిధాయ । *(కొబ్బరికాయ పైన క్రొత్త వస్త్రమును పెట్టవలయును. అంచుగల తెల్లని వస్త్రము, అంచుగల ఎర్రని అవికెగుడ్డ కలిపి పెట్టవలయును)*

"కలశస్యోపరి శ్రీ **వరసిద్ధి వినాయక** ప్రతిమాం నిధాయ"

(కలశముపైనున్న కొబ్బరికాయ మీద పెట్టిన వస్త్రముపైన స్వామి ప్రతిమను పెట్ట వలయును)

[కలశము పైన నారికేళమును తూర్పువైపునకు శిఖ ఉండునట్లు అడ్డముగా ఉంచి కలశముపైనున్న కొబ్బరికాయ మీద స్వామి ప్రతిమను ప్రతిష్టించి పూజించుట విధివిధానము. శిష్టాచారము. అలా కాకుండా ప్రస్తుతము వాడుకలో ఉన్నట్లుగా నారికేళమును నిలువుగా ఊర్ధ్వశిఖగా ఉంచిన యెడల,

"కలశస్య పురతః శ్రీ **వరసిద్ధి వినాయక** ప్రతిమాం నిధాయ"

అని కలశమునకు ముందువైపున ప్రతిమను పెట్టవలయును. చిత్రపటమైనచో కలశమునకు వెనుక పెట్టవలయును. పటమునకు ప్రాణప్రతిష్ఠాపన ఉండదు]

గణేశ గాయత్ర్యా త్రివార మభిమన్త్ర్య ।

(మూడుసార్లు క్రింది మన్త్రముతో కలశమును అభిమన్త్రించవలయును)

మం ॥ ఏకదన్తాయవిద్మహే శూర్పకర్ణాయ ధీమహి ।
తన్నో దన్తిః ప్రచోదయాత్ ॥ *(మూడు మార్లు)*

(శ్లో॥ **వక్రతుండమహాకాయ సూర్యకోటి సమప్రభ**
నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు సర్వదా।) *(మూడు మార్లు)*

సాఙ్గం సాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివారసమేతం అస్మిన్ కలశే అస్యాం ప్రతిమాయాఞ్చ **(సిద్ధి బుద్ధి సమేత) వరసిద్ధి వినాయక దేవతా** మావాహయామి స్థాపయామి పూజయామి ।*(స్వామి ప్రతిమ మరియు కలశముల మీద పుష్పాక్షతలను వేయవలయును)*

శ్లో॥ దేవేశ భక్తసులభ సర్వాఽవరణసంయుత ।
యావత్వాం పూజయిష్యామి తావత్వం సుస్థిరోభవ ॥

ఇతి సంప్రార్థ్య । ఆచమ్య । ఓం కేశవాయస్వాహా (నమః) । .. .. శ్రీ కృష్ణాయనమః ।

పూర్వోక్త ఏవఙ్గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ సాఙ్గ సపరివార శ్రీ **వరసిద్ధి వినాయక దేవతా** ప్రీత్యర్థం పురుషసూక్త తథా శ్రీసూక్త విధానేనచ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచారాదిపూజా ఙ్కరిష్యే ।
(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)

కలశారాధనమ్

తతః కలశారాధనఙ్కరిష్యే । *(కుడిచేతి వ్రేళ్ళతో నీటిని తాకవలయును)*
(ఒక పాత్రలో నీరు పోసి పీఠమునకు యజమానికి మధ్య ముందు భాగములో ఒక తములపాకు మీద పెట్టవలయును. ఇది పూజాజల కలశము. ఆచమనము, సంకల్పమునకు తప్ప, ఉత్తరోత్తరా మిగతా పూజా కార్యక్రమములో ఉపయోగించే జలమును ఈ కలశము నుంచియే గ్రహించే వలయును)

కలశం గన్ధపుష్పాక్షతైరభ్యర్చ్య ।
(కలశపాత్రకు మూడు వెపుల గన్ధము, కుంకుమ, అక్షతల నలఙ్కరించేవలయును. పాత్రలో సువాసన గల పుష్పము, చందనము, తులసీదళములను వేయవలయును)

కలశస్యోపరి హస్తం నిధాయ । *(కలశపాత్రపైన అరచేయి బోర్లించి పెట్టవలయును. ఉంగరపు వేలును నీటిలో ముంచేవలయును. లేదా కలశపాత్ర పైన అరచేతులతో కూర్మ లేదా మత్స్య ముద్రను పట్టవచ్చును)*

శ్లో॥ కలశస్యముఖే విష్ణుః, కణ్ఠే రుద్రస్సమాశ్రితః ।
మూలే తత్రస్థితోబ్రహ్మా, మధ్యే మాతృగణాస్మృతాః ।
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసున్ధరా ।

ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ।
అఙ్గైశ్చసహితాస్సర్వే కలశామ్బుసమాశ్రితాః ।
సర్వేసముద్రా స్సరిత తీర్థానిచ నదా హ్రదాః ।
ఆయాన్తు దేవపూజార్థం దురితక్షయకారకాః ॥

మం ॥ ఆకలశేషుధావతి । పవిత్రే పరిషిచ్యతే । ఉక్థైర్యజ్ఞేషువర్ధతే । ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్న మాపోఽ మృత మాప స్సమ్రాడాపో విరాడాపస్స్వరా డాపశ్ఛన్దాగ్ స్యాపో జ్యోతీగ్ ష్యాపో యజూగ్ ష్యాపస్సత్య మాపస్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్ ।

శ్లో॥ గఙ్గేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి ।
నర్మదేసిన్ధు కావేర్యా జలేఽస్మిన్ సంనిధిఙ్కురు ॥
శ్లో॥ కావేరీ తుఙ్గభద్రాచ కృష్ణవేణీచ గౌతమీ ।
భాగీరథీచ విఖ్యాతాః పఞ్చగఙ్గాః ప్రకీర్తితాః ॥

(కలశమువై నుంచిన చేతిని తీసి, ఒక తములపాకును కలశములోని నీటిలో ముంచి తీసి, ఆ నీటిని, ...)

కలశోదకేన పూజాద్రవ్యాణి సమ్ప్రోక్ష్య । *(..పూజా ద్రవ్యముల పైన చేల్లవలయును)*

దేవం సమ్ప్రోక్ష్య । *(..స్వామి ప్రతిమ పైన చేల్లవలయును)*

ఆత్మానఞ్చ సమ్ప్రోక్ష్య । *(..తన శిరము పైన, ధర్మ పత్ని శిరము పైన మరియు పూజలో పాల్గొనుచున్న పరివారము పైన చేల్లవలయును)*

ప్రాణప్రతిష్ఠాపనమ్

(౧. పౌరాణికవిధి ననుసరించేగోరువారు మన్త్ర, న్యాస భాగలుప్తముగ, కేవల శ్లోక, విధివాచ్య ప్రయుక్తముగ ఆచరించుకొన శాస్త్రనిర్దేశితము. పురుష, శ్రీసూక్త ప్రత్యామ్నాయముగ ( ) లలో నీయబడిన శ్లోక రూపములు ప్రయోగయోగ్యములు. ''ఓం'' బదులుగా "ఔం", "స్వాహా" బదులుగ "నమః" ప్రయోగ గ్రాహ్యాము.

*౨. **విస్తృత** విధిని చేయగోరువారు **తరువాత పుటలలో చూడగలరు)***

ప్రాణప్రతిష్ఠాపన జ్కరిష్యే ।

అస్య శ్రీ సాఙ్గ సపరివార ***వరసిద్ధి వినాయక దేవతా*** ప్రాణప్రతిష్ఠాపన మహామన్త్రస్య । బ్రహ్మ విష్ణు మహేశ్వరా ఋషయః । ఋగ్యజుస్సామా థర్వణ వేదా శ్ఛన్దాంసి । శ్రీ ***వరసిద్ధి వినాయకో దేవతా*** । హ్రాం బీజం । హ్రీం శక్తిః । క్రోం కీలకం । శ్రీ సాఙ్గసపరివార ***వరసిద్ధి వినాయక దేవతా*** ప్రాణప్రతిష్ఠాసిద్ధ్యర్థే జపే వినియోగః ।

న్యాసము:

హ్రాం అఙ్గుష్ఠాభ్యాం నమః । హ్రీం తర్జనీభ్యాం నమః । హ్రూం మధ్యమాభ్యాం నమః । హ్రైం అనామికాభ్యాం నమః । హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః । హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః ॥ హ్రాం హృదయాయ నమః । హ్రీం శిరసే స్వాహా । హ్రూం శిఖాయై వషట్ । హ్రైం కవచాయ హుం । హ్రౌం నేత్ర త్రయాయ వౌషట్ । హ్రః అస్త్రాయ ఫట్ – ఓం భూర్భువస్సువరోమితి దిగ్బన్ధః – భూర్భువస్సువరోమ్. హృది హస్తం దత్వా । ఓం హ్రాం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం సోహం హంసః సాఙ్గ సపరివార శ్రీ ***వరసిద్ధి వినాయక దేవతా*** మమప్రాణా ఇహప్రాణాః । ఓం హ్రాం హ్రీం క్రీం యం రం లం వం శం షం సం హం ళం క్షం సోహం హంసః సాఙ్గ సపరివార శ్రీ ***వరసిద్ధి వినాయక దేవతా*** మమజీవ ఇహజీవ స్థితః । ఓం హ్రాం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం సోహం హంసః సాఙ్గ సపరివార ***వరసిద్ధి వినాయక దేవతా*** మమ సర్వేన్ద్రియాణి వాఙ్మనో బుద్ధ్యహఙ్కార కామరాగాం తం పృథివ్యాపస్తేజో వాయురాకాశ శ్శబ్దస్పర్శ రూపరస గన్ధ త్వక్చక్షు శ్శ్రోత్ర జిహ్వాఘ్రాణ వాక్పాణి పాద పాయూపస్థ ప్రాణాః ఇహైవాఽగత్య అస్మిన్ బిమ్బే సుఖం చిరన్తిష్ఠన్తు స్వాహా । (స్వామి మీద అక్షతలను వేయవలయును)

అఞ్జలౌ పుష్పాణి గృహీత్వా । (కొన్ని పుష్పములను దోసిలిలోనికి తీసికొనవలయును)

మూలమన్త్రముచ్చార్య । "ఓం నమో ***వినాయకాయ***" । పుష్పాఞ్జలిం దద్యాత్ । (దోసిలిలోని పుష్పములను స్వామి ప్రతిమ మీద మరియు కలశము మీద వేయ వలయును.)

(ఒక తములపాకును పూజాకలశ జలములో ముంచి తీసి స్వామి ప్రతిమ మరియు కలశముల మీద అచ్ఛాదనగా పట్టుకొని క్రింది మన్త్రము చెప్పాలి)

మం ॥ ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనో ధేహిభోగమ్ ।
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త మనుమతే । మృళయానస్స్వస్తి । వాఙ్మ ఆసన్ నసోః ప్రాణః । అక్ష్యోశ్చక్షుః । కర్ణయో శ్శ్రోత్రమ్ ।బాహువోర్బలమ్ । ఊరువో రోజః । అరిష్టా విశ్వాన్యఙ్గాని తనూః । తనువామే సహనమస్తే అస్తు మామా హిగ్ంసీః । అమృతంవై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే। ఆత్వా వహన్తుహరయస్సచేతసశ్శ్వేతైరశ్వై స్సహ కేతుమద్భిః । వాతాజరై ర్బలవద్భి ర్మనోజ పైరాయాహి శీఘ్రం మమ హవ్యాయ శర్వోమ్ ।

(శ్లో॥ శిరః శ్రోత్రం తథా నాసామోష్ఠం జిహ్వాం తథైవచ ।
కణ్ఠం కుక్షిఞ్చ హృదయం కటి బాహూ తథాఙ్గుళీన్ ।
ఊరూ జానూచ పాదాన్తం తత్తం న్యాసం వినిర్దిశేత్ ।)

(తములపాకును తిరిగి పూజాకలశ జలములో ఉంచాలి)

*(కుడిచేతిలోకి అక్షతలను తీసికొనవలయును. '..**భవ**' అనినప్పుడల్లా స్వామి ప్రతిమ మీద మరియు కలశము మీద అక్షతలను వేయవలయును)*

ఆవాహితోభవ । స్థాపితోభవ । అవకుణ్ఠితోభవ । సమ్ముఖోభవ । సన్నిరుద్ధో భవ ।ప్రసీద ప్రసీద । స్థిరోభవ । వరదోభవ । సుముఖోభవ । సుప్రసన్నోభవ । స్థిరాసనఙ్కురు ।

సాఙ్గ సపరివార **వరసిద్ధి వినాయక దేవతా** ప్రాణప్రతిష్ఠాపన ముహూర్త స్సుముహూర్తోఽస్తు । నైవేద్య ఙ్కుర్యాత్ ।

(అవసర నైవేద్యముగా ఫలద్వయమును కాని, నారికేళ శకలద్వయమును కాని నివేదించవలయును)

(పురాణోక్తం: పుణ్డరీకాక్ష గోవిన్ద.. .. శ్రీ **వరసిద్ధి వినాయకాయ న***మః ।*
అమృతనైవేద్యం నారికేళశకలే సమర్పయామి ।
ప్రాణాయ నమః । ...సమానాయ నమః । మధ్యేమధ్యే పానీయం సమర్పయామి । ఉత్తరాపోశనం సమర్పయామి ।)

మం ॥ ఓం భూర్భువస్సువః । .. ..

శ్రీ **వరసిద్ధి వినాయకాయ**నమః ।

అమృతనైవేద్యం నారికేళశకలే (కదళీ ఫలే ఇత్యాదిః) సమర్పయామి । .. ..

మం ॥ ఓం ప్రాణాయ స్వాహా ।...ఓం సమానాయ స్వాహా ।

.. .. పాదౌ ప్రక్షాళయామి । ఆచమనీయం సమర్పయామి ।

తతః ధ్యానమ్ ।

శ్లో॥ **భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం**
విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజ మహం భజే
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజమ్
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధివినాయకమ్
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభమ్
భక్తాభీష్టప్రదం తస్మాద్ధ్యాయే త్తం విఘ్ననాయకమ్
ధ్యాయేద్గజాననం దేవం తప్త కాంచన సన్నిభమ్
చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితమ్

శ్రీ **వరసిద్ధి వినాయకాయ**నమః । ధ్యాయామి ।

*(శ్రీ **వరసిద్ధి వినాయక** స్వరూపమును మనసునందు నిలుపు కొనవలయును)*

ఆవాహనమ్

మం ॥ ఓం సహస్రశీర్షా పురుషః । సహస్రాక్ష స్సహస్రపాత్ ।
స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్ ।
(శ్లో॥ సహస్రశీర్షః పురుషః సహస్రాక్ష స్సహస్రపాత్ ।
సవృత్వా విశ్వతో భూమి మత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్ ॥)

మం ॥ హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజామ్ ।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥
(శ్లో॥ సువర్ణవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్ ।
చన్ద్రాం స్వర్ణమయీం లక్ష్మీం జాతవేదో మ ఆహ్వాయ ॥)

శ్లో॥ **ఆత్రాగచ్ఛ జగద్వంద్య సుర రాజర్చితేశ్వర |**
అనాథనాథ సర్వజ్ఞ గౌరీ గర్భ సముద్భవ ||

సాఙ్గాయ సపరివారాయ శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । ఆవాహయామి ।

(స్వామి ప్రతిమ మరియు కలశముల మీద పుష్పాక్షతలను వేయవలయును)

ఆసనమ్

మం ॥ ఓం పురుష ఏవేదగ్ం సర్వమ్ । యద్భూతం యచ్చభవ్యమ్ ।
ఉతామృతత్వ స్యేశానః । యదన్నేనా తిరోహతి ।
(శ్లో॥ భూతం భవ్యఞ్చ యత్సర్వమిదం పురుష ఏవహి ।
ఈశాన స్సోఽమృతత్వస్య యదన్నేనా తిరోహతి ॥)

మం ॥ తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ ।
యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వం పురుషానహమ్ ॥
(శ్లో॥ తాం మ ఆహ్వాయ హే దేవ! లక్ష్మీం దివ్యా మనన్యగామ్ ।
యస్యాన్తు ప్రాప్నుయాం హేమ గా మశ్వాన్ పురుషానహమ్ ॥)

శ్లో॥ **మౌక్తికైః పుష్య రాగైశ్చ నానా రత్నైర్విరాజితం |**
రత్న సింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం ||

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః ।నవరత్నఖచిత సింహాసనం సమర్పయమి ।

(స్వామి ప్రతిమ మరియు కలశముల ముందు పుష్పాక్షతలను ఉంచేవలయును)

పాద్యమ్

మం ॥ ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్శ్చ పూరుషః ।
పాదోఽస్య విశ్వా భూతాని । త్రిపాదస్యామృతన్దివి ।
(శ్లో॥ ఏతావా నస్య మహిమా తస్మాజ్జ్యాయాంశ్చ పూరుషః ।
పాదోఽస్య సర్వభూతాని త్రిపాదస్యామృతం దివి ॥)

మం ॥ అశ్వపూర్వాం రథమధ్యామ్ హస్తినాద ప్రబోధినీమ్ ।

శ్రియం దేవీ ముపహ్వయే శ్రీర్మాదేవీజుషతామ్ ॥

(శ్లో॥ హయపూర్వాం రథమధ్యాం గజనాద ప్రబోధినీమ్ ।
ఉపాహ్వయే శ్రియం దేవీం సా శ్రీర్మాం జుషతాం సదా ॥)

శ్లో॥ **గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక |**
భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ||

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । పాదయోః పాద్యం సమర్పయామి ।
(పూజాకలశములోని నీటిని ఉద్ధరణితో తీసి స్వామి ప్రతిమ మరియు కలశములకు చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

అర్ఘ్యమ్

మం ॥ త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోఽస్యేహాఽఽ భవాత్పునః ।
తతో విశ్వఙ్వ్యక్రామత్ । సాశనా నశనే అభి ।

(శ్లో॥ త్రిపాత్స్వరూపః పురుషో విశ్వరూపా దుదైత్కిల ।
తస్యాంశ రూప మభవ ద్విశ్వరూప మిదం పునః ।
తత శ్చరాచరం సర్వ మభిక్రామన్ స తిష్ఠతి ॥)

మం ॥ కాంసోఽస్మితాం హిరణ్యప్రాకారా మార్ద్రాం జ్వలన్తీం తృప్తాం
తర్పయన్తీమ్ ।పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

(శ్లో॥ కాం సుస్మితాం హేమవర్ణా మార్ద్రాం జ్యోతిస్స్వరూపిణీమ్ ।
తృప్తాం పూజాదిభి ర్భక్తాం తర్పయన్తీం వరాదిభిః ।
పద్మవర్ణాం పద్మవాసాం తాం మాం ప్రత్యాహ్వయే శ్రియమ్ ॥)

శ్లో॥ **గౌరీ పుత్ర నమస్తేస్తు శంకరప్రియ నన్దన |**
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ||

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । హస్తయోరర్ఘ్యం సమర్పయామి ।
(పూజాకలశములోని నీటిని ఉద్ధరణితో తీసి స్వామి ప్రతిమ మరియు కలశములకు చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

ఆచమనీయమ్

మం ॥ తస్మాద్విరాడ జాయత । విరాజో అధి పూరుషః ।

స జాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మథో పురః ।

(శ్లో॥ తస్మా దజాయత విరా డ్విరాజ శ్చాధి పూరుషః ।
సభూమిం పురతః పశ్చా దథోర్ధ్వం చాతిరిచ్యత ॥)

మం॥చన్ద్రామ్ప్రభాసాం యశసాజ్వలన్తీం శ్రియంలోకే దేవజుష్టా ముదారామ్ ।

తాంపద్మినీమీం శరణమహం ప్రపద్యేఽలక్ష్మీ ర్మేనశ్యతాం త్వాంవృణే ॥

(శ్లో॥ చన్ద్రప్రభాం యశోభాసా ముదారాం దేవపూజితామ్ ।
పద్మినీ మీం శుభాం లోకే ప్రపద్యే శరణం శ్రియమ్ ।
దేవీ! మే నశ్యతా మశ్రీః త్వాం శ్రీ లక్ష్మీ మహం వృణే ॥)

శ్లో॥ **అనాథ నాథ సర్వజ్ఞ గీర్వాణ సురపూజిత |**
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మహాప్రభో ||

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । ముఖే ఆచమనీయం సమర్పయామి ।

(పూజాకలశములోని నీటిని తములపాకుతో లేదా ఉద్ధరణితో తీసి స్వామి ప్రతిమ మరియు కలశములకు చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

మధుపర్కమ్

శ్లో॥ **దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సంయుతం |**
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ||

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః ।మధుపర్కం సమర్పయామి ।

(ఒక పాత్రలో మధుపర్కమును స్వామి ప్రతిమకు, కలశమునకు చూపి ముందు ఉంచేవలయును)

మధుపర్క ప్రాశనానన్తరం ఆచమనీయం సమర్పయామి ।

(పూజాకలశములోని నీటిని ఉద్ధరణితో తీసి స్వామికి చూపి ఒక పాత్రలోకి విడువ వలయును)

స్నానమ్

మం ॥ యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞమతన్వత ।

వసన్తో అస్యాఽసీదాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః ।

(శ్లో॥ పురుషం యం పశుం కృత్వా దేవా యజ్ఞం వితేనిరే ।

తత్రాఽజ్యం తద్వసన్తర్తు ర్గ్రీష్మ ఇధ్మశ్శర ద్ధవిః ॥)

మం ॥ ఆదిత్యవర్ణే తపసోఽధిజాతో వనస్పతిస్తవ వృక్షోఽథ బిల్వః ।

తస్యఫలాని తపసానుదన్తు మాయాన్త రాయాశ్చబాహ్యా అలక్ష్మీః ॥

(శ్లో॥ భానువర్ణే బిల్వభూజః తపసస్తేఽధ్యజాయత ।

తవానుకంపయా దేవి! వనస్పతిఫలాని పై ।

అభ్యన్తరాశ్చ బాహ్యా శ్చాలక్ష్మీః సర్వా నుదన్తు మే ॥)

శ్లో॥ నదీనాంచైవ సర్వాసాం ఆనీతం నిర్మలోదకమ్ ।

స్నానం స్వీకురు దేవేశ మయాదత్తం **వినాయక** ॥

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । కలశోదకేన స్నపయామి ।

(పూజాకలశములోని నీటిని తములపాకుతో లేదా ఒక పుష్పముతో తీసి స్వామి ప్రతిమ మీద, కలశము మీద చిలుకరించేవలయును)

అథ పఞ్చామృత స్నానమ్

శ్లో॥ స్నానం పఞ్చామృతైర్దేవ గృహాణ **గణనాయక** ।

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ **గణ పూజిత** ॥

శ్లో॥ కామధేను సముద్భూతం సర్వేషాం జీవనం పరమ్ ।

తేజః పుష్టికరం దివ్యం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । **పంచామృత స్నానం సమర్పయామి** ।

మం ॥ ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృష్ణియమ్ ।

భవా వాజస్య సఙ్గథే ॥ క్షీరేణ స్నపయామి ।

(తములపాకుతో ప్రతిమ, కలశముల పైన ఆవుపాలను చిలుకరించేవలయును)

శ్లో॥ పయసస్తు సముద్భూతం మధురామ్లం శశిప్రభమ్ ।

దధ్యానీతం మయాదేవ స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

మం ॥ దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః ।

సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥

దధినా స్నపయామి ।

(తములపాకుతో ప్రతిమ, కలశముల పైన ఆవుపెరుగును చిలుకరించేవలయును)

శ్లో॥ నవనీత సముత్పన్నం సర్వ సంతోషకారకమ్ ।

ఘృతంతుభ్యం ప్రదాస్యామి స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

మం ॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా ।

త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః ॥ ఆజ్యేన స్నపయామి

(తములపాకుతో ప్రతిమ, కలశముల పైన ఆవు నేతిని చిలుకరించేవలయును)

శ్లో॥ పుష్పరేణు సముద్భూతం సుస్వాదు మధురం మధు ।

తేజః పుష్టికరం దివ్యం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

మం ॥ మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః ।మాధ్వీర్నస్సన్త్వోషధీః।

మధునక్తముతోషసి మధు మత్పార్థివగ్ం రజః । మధుద్యౌరస్తునః పితా ।

మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః ।మాధ్వీర్గావో భవన్తునః ॥

మధునా స్నపయామి । *(తేనెను చిలుకరించేవలయును)*

శ్లో॥ ఇక్షుసార సముద్భూతా శర్కరా పుష్టిదా శుభా ।

మలాపహారికా దివ్యా స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥

మం ॥ స్వాదుఃపవస్వ దివ్యాయ జన్మనే స్వాదురిన్ద్రాయ సుహవీతునామ్నే ।

స్వాదుర్మిత్రాయ వరుణాయవాయవే బృహస్పతయే మధుమాగ్ంఅదాభ్యః ।

మం ॥ తాశ్శర్కరా ఽభవన్ తచ్ఛర్కరాణాగ్ం శర్కరత్వమ్ వజ్రోవైశర్కరాః ।

పశురగ్నిర్యచ్ఛర్కరాభి రగ్నిం పరిమినోతి । వజ్రేణై వాస్మైపశూన్ పరి

గృహ్ణాతి । తస్మాద్వజ్రేణ పశవః । పరిగృహీతాస్తస్మాత్స్థేయానస్థేయ సోనోప

హరతి । అత్ర సప్తాభిః పశుకామస్య ॥

శర్కరయా స్నపయామి ।

(తములపాకుతో ప్రతిమ, కలశముల్పైన శర్కరను చిలుకరించేవలయును)

సువాసిత స్నానమ్

శ్లో॥ చమ్పకాశోక వకుళ మాలతీ మోగదారిభిః ।
వాసితం స్నిగ్ధతాహేతు తైలఞ్చ ప్రతిగృహ్యతామ్ ॥

(తములపాకుతో ప్రతిమ, కలశముల పైన పన్నీటిని చిలుకరించేవలయును)

ఫలరసమ్

మం ॥ యాఃఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః ।
బృహస్పతిః ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో॥ నారికేళ ఫలోద్భూతా త్రినేత్ర హర సమ్మిత ।
శిఖయా దురితం సర్వం పాపం పీడాఞ్చమేనుద ॥

నారికేళఫల జలేన స్నపయామి । *(తములపాకుతో ప్రతిమ, కలశముల పైన నారికేళ జలమును చిలుకరించేవలయును)*

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । పఞ్చామృతస్నానం సమర్పయామి ।

శుద్ధోదక స్నానమ్

శ్లో॥ **గంగాది సర్వతీర్థేభ్యః ఆహృతైరమలైర్జలైః ।**
స్నానం కురుష్వ భగవన్ ఉమాపుత్ర నమోస్తుతే ॥

(తములపాకుతో కలశములోని జలమును ప్రతిమ, కలశముల పైన తొమ్మిది మారులు క్రింది మన్త్రములను పఠించుతూ చిలుకరించేవలెను)

మం ॥ ఓం ఆపోహిష్ఠామ యోభువః । తానఊర్జేదధాతన । మహేరణాయ

చక్షసే । యోవశ్శివతమో రస స్తస్యభాజయతేహనః । ఉశతీరివ మాతరః ।

తస్మా అరఙ్గ మామ వో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయ థాచనః ।

శ్రీ **వరసిద్ధి వినాయకాయ** నమః । శుద్ధోదక స్నానం సమర్పయామి ।
స్నానానన్తరం ఆచమనీయం సమర్పయామి ।
(పూజాకలశములోని జలమును ఉద్ధరణితో తీసి స్వామికి చూపి ఒక పాత్రలోకి విడువవలయును)

వస్త్రమ్

